19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 10 ఏప్రిల్ 2025 | పేజీలు : 8


## ఏఐసీసీ సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 9 :** ఏఐసీసీ సమావేశాలకు మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. గుజరాత్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అహమదాబాద్ లో నిర్వహించిన ఏఐసీసీ సమావేశానికి తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఆయనతోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల నిర్వహణ

- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 9 :** ఈ నెల 11 నుండి 13 వ తేదీ వరకు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి జయంతి ఉత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు, ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ,జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 నుండి జయంతి కార్యక్రమాలు జరుగనున్న నేపథ్యంలో 10వ తేదీలోగా ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని, క్రింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 3 రోజుల పాటు లైటింగ్, హోర్డింగ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 11 వ తేదీ రాత్రి నుండి 13 వ తేదీ ఉదయం వరకు సుమారు రెండు లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని, సుమారు 45 వేల మంది మాల విరమణ చేస్తారని తెలిపారు. ఈ 3 రోజుల పాటు 14 కౌంటర్లను ఏర్పాటు చేసి సుమారు 5 లక్షల ప్రసాదలను అందుబాటులో జరుగు తుందని పేర్కొన్నారు.ఆలయ ప్రాంగణంలో 64 సిసి కెమెరాలు ఉండగా అదనంగా 50 సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, 6 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. 3 రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమా లు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. ఇందుకోసం ఒక వేదికను ఏర్పాటు చేసి 100 మంది కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాల న్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు కొండపైకి వెళ్లేందుకు ఆర్. టి. సి. బస్సులను పెంచాలని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ఆదేశించారు. చలువ పందిర్లు ఏర్పాటు చేయాలని, కోనేరు వద్ద భక్తులు అధిక సంఖ్యలో స్నానం ఆచరించే వీలు ఉన్నందున ఎప్పటి కప్పుడు నీటిని శుభ్రం చేయించాలని మున్సిపల్ అధికారులను, భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ అధికారులను, 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని విద్యుత్ అధికారులను ఆయన ఆదేశించారు. కేశఖండనకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండా కళ్యాణ కట్ట వద్ద ఎక్కువ మంది నాయీబ్రాహ్మణులను ఏర్పాటు చేయాలని, అధికారులకు సూచించారు. పబ్లిక్ టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జయంతి ఉత్సవాలను విజయ వంతంగా పూర్తి చేయుటకు షిఫ్ట్ ల వారీగా

2లో

## పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని ఉపసంహరించుకోవాలి

- పెట్రోల్, డీజిల్ ధరలను అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా సవరించాలి
- కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ కు లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 9 :** పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని ఉపసంహరించుకోవాలని, పెట్రోల్, డీజిల్ ధరలను అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా సవరించాలని కోరుతూ బుధవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి కేంద్రమంత్రి నిర్మల సీతారామనక్కు లేఖ రాశారు. అంతర్జాతీయ మార్కెట్లో 2013లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 110 డాలర్లు ఉంటే నాడు లీటర్ పెట్రోల్ ధర రూ.80, లీటర్ డీజిల్ ధర రూ.55 ఉందని, ప్రస్తుతం 2025లో క్రూడాయిల్ బ్యారెల్ ధర 60 డాలర్లకు తగినప్పటికీ ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర రూ.108,లీటర్ డీజిల్ ధర రూ.95గా పెరగడం ఆశ్చర్యాన్ని కల్గిస్తుందన్నారు.2022 నుంచి అంతర్జా తీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలుపతనమవుతున్న దేశీయంగా ధరలు మాత్రం తగ్గడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు,వంట గ్యాస్ సిలిండర్ పై రూ.50 పెంచడంతో సామాన్యుల పై భారం పడు తుందని, పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను ఉపసంహరించుకోవాల న్నారు. దేశం లో అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలకు అనుగుణంగానే పెట్రోల్, డీజిల్ ధరలను సవరించి వినియోగదారులపై భారం పడకుండా చూడాలని లేఖలో పేర్కొన్నారు.

## నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- జగిత్యాల డీఎస్పీ రఘు చందర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 9 :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం మరియు నేరాలను కట్టడి చేయవచ్చని జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంచి ఉద్దేశంతో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రార్థన మందిరాల్లో దొంగతనాల నివారణ గురించి జిల్లా పోలీసుల విజ్ఞప్తి మేరకు బుధవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని కళ్యాణ రామయ్య ఆలయంలో ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను ఆలయ కమిటీ, గ్రామ పెద్దలతో కలసి డిఎస్పి రఘు చందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారిం చేందుకు అవకాశం ఏర్పడు తుందన్నారు.రోడ్డు ప్రమాదాలు, దొంగ తనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి

2లో

## ఈ నెల 11న అపెరల్ పార్క్‌లో యూనిట్ ప్రారంభం

- హాజరుకానున్న నలుగురు మంత్రులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఏర్పాట్ల పరిశీలన, అధికారులకు పలు సూచనలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 09 :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ ను రాష్ట్ర మంత్రులు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. ఈ సందర్భంగా అపెరల్ పార్క్ ను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ నెల 11వ తేదీన శుక్రవారం జిల్లా ఇన్చార్జి మంత్రి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఆయా శాఖల మంత్రులు పార్కులోనే టెక్స్ పోర్ట్ యూనిట్ ను ప్రారంభిస్తారని వెల్లడించారు. మంత్రుల రాక సందర్భంగా ఏర్పాట్లను కలెక్టర్ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రారంభమ నంతరం సభ నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. కావాల్సిన ఏర్పాట్లను రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ శాఖ వారు బందోబస్తు ఇతర పనులను చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ రాధాబాయి, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల నాయబ్ తహశీల్దార్ విజయ్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విప్, ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 9 :** మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి మామ. పెగడపల్లి మండలం బతికెపల్లి గ్రామానికి చెందిన కాలగిరి ముత్యంరెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ కుమార్, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## తండ్రిని హత్య చేసిన కుమారుడికి జీవితఖైదు, జరిమానా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 9 :** తండ్రి హత్య కేసులో కుమారుడికి జీవితఖైదు, రూ.6వేల జరిమానా విధిస్తూ బుధవారం జిల్లా న్యాయమూర్తి నీలిమ తీర్పు వెలువరించారు. వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోడిసెలపేట గ్రామానికి చెందిన రెబ్బన్ పోచయ్యకు అతని కుమారుడు లచ్చయ్యకు 2022 ఏప్రిల్ 1న గోడవ జరుగగా, లచ్చయ్య తండ్రి పోచయ్యను కర్రతో తలపై, శరీరంపై విచక్షణరహితంగా దాడి చేశాడు. దీంతో తీవ్రంగా గాయపడిన పోచయ్యను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు సాక్ష్యాధారాలు సమర్పించగా, బుధవారం నిందితుడైన లచ్చయ్యకు జీవితఖైదు.రూ.6 వేల జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి నీలిమ తీర్పు వెలువరించారు. కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన పిపి మల్లికార్జున్, విచారణాధికారులు కోటేశ్వర్, ఎస్ఐ నరేష్, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుల్ కిరణ్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల నిర్వహణ

**మొదటి పేజీ తరువాయి...**అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, డి. ఎస్పీ., రఘు చందన్, కొండగట్టు ఆలయ ఈ. ఓ. శ్రీనివాస రావ్ , జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ , కలెక్టరేట్ ఏ. ఓ. హాకీం, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్ స్పందన , ఎంపీడీఓలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**మొదటి పేజీ తరువాయి...**పట్టుకోవడానికి పోలీ సులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుంద న్నారు.గొల్లపల్లి మండలంలోని ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటులో ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో కృషి చేసిన వారిని డీఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి సి.ఐ రాం నరసింహారెడ్డి, ఎస్.ఐ లు సతీష్,శ్రీధర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ భూమయ్య, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ప్రయోజనాల పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా అబ్దుల్ రెహమాన్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 9 :** నగరంలో నేడు ప్రజా ప్రయోజనాల పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గా అబ్దుల్ రెహమాన్ బిన్ మహమ్మద్ ని నియామకం చేయడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ..సేవా స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తూ అవినీతి మీద పోరాడుతానని నా మీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అమీర్ గారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# గురుకుల ఇంటర్ దరఖాస్తులకు ఈనెల 23చివరి తేదీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 9 :** ఏప్రిల్ 23 లోపు గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోవాలి అనిజిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి అన్నారు. ఏప్రిల్ 23 లోపు గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణలోని 35 గురుకుల జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ప్రవేశాల కొరకు తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయ సంస్థ టి.జి.ఆర్.జె.సి సెటిటి 2025 నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15 బాలుర, 20 బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో ఈ ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు దరఖాస్తు తీసుకోవడానికి అర్హులని, ఏప్రిల్ 23 లోపు ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవాలని, మే 10న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఎంపీసీ బైపిసి ఎమ్మెల్సీ గ్రూపులో కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశాలు పొందుతారని, ప్రవేశ పరీక్షల్లో మెరిట్ రిజర్వేషన్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని, 1496 ఎంపీసీ, 1440 బైపిసి, 60 ఎంఈసి సీట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఆదిలాబాద్ వరంగల్ ఖమ్మం, కరీంనగర్ నిజామాబాద్ నల్గొండ మహబూబ్నగర్ హైదరాబాద్ రంగారెడ్డి సంగారెడ్డి సిద్దిపేట మెదక్ జిల్లా కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారని , ఇతర వివరాలు కోసం 040 24734899 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### సన్న బియ్యం లబ్దిదారుల ఇంట్లో భోజనం చేసిన

# సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 9 :**

కరీంనగర్ జ్యోతినగర్ లోని సన్న బియ్యం లబ్దిదారులు బోనాల భారతి శంకర్ ఇంట్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల లబ్దిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని స్వయంగా ఫోన్ చేసి మాఇంటికి భోజనానికి రావాలని నన్ను ఆహ్వానించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కటౌట్ ఏర్పాటు చేసుకొని కటౌట్ ముందు కూర్చోబెట్టి నాకు భోజనం పెట్టారని నరేందర్ రెడ్డి తెలిపారు .గతంలో దొడ్డు బియ్యం తినలేక ఇబ్బందులు పడ్డామని దళారులు మా ఇండ్ల చుట్టూ దొడ్డు బియ్యం కొంటామని తిరుగేవారని ఇప్పుడు ఆబాధ తప్పిందని అన్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సమైఖ్య అధ్యక్షురాలు పెద్దిగారి పద్మ తిరుపతి,పుల్లల దేవేంద్ర,శోభారాణి, గడ్డల కోమలత,దయ్యాల మమత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం కుట్రలను తిప్పి కొడదాం

**-కేంద్రం రాజ్యాంగ సవరణ ప్రయత్నాల వల్ల రిజర్వేషన్లకు ముప్పు**

**-అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచి కుల, మతాల మధ్య చిచ్చు పెట్టడమే బిజెపి ఎజెండా**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 9 :** అభివృద్ధి సంక్షేమాన్ని మరిచి బిజెపి ప్రభుత్వం కుల మతాల మధ్య చిచ్చు పెట్టడమే ఎజెండాగా పెట్టుకుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారంజై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఎలిగేడు మండలం ర్యాకల్ దేవపల్లి గ్రామం నుండి రాములపల్లె గ్రామం వరకు బుధవారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరిట చేస్తున్న ప్రయత్నాలు రిజర్వేషన్లకు ముప్పు తీసుకురావడమే లక్ష్యంగా కనిపిస్తున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమకూర్చి రచించిన రాజ్యాంగం వల్లనే ఇప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. పెద్ద పెద్ద కుబేరుల కాసేందుకే రాజ్యాంగ సవరణకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. వీటిని తిప్పి కొట్టే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఏఐసీసీ అగ్రనేత చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ప్రజలు, ముఖ్యంగా అనగారిన వర్గాలు మద్దతు ఇవ్వాలని కోరారు. కుబేరుల నుండి నల్లధనం వెలికి తీస్తామని హామీ ఇచ్చి బిజెపి మాట నిలుపుకోలేదని, వారికి నల్లధనాన్ని వైట్ మనీ గా చేసుకునే ఛాన్స్ ఇచ్చారని చెప్పారు. అలాగే జన్ దన్ బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నయా పైసా వేయలేదని పేర్కొన్నారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే బిజెపి విధానమని చెప్పారు. కోట్లల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ దిశగా కనీసం ఆలోచనలు కూడా చేయడం లేదని అన్నారు. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతోమంది పేదల కడుపులు నింపుతున్నదని అన్నారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు.స్వతంత్రం వచ్చినప్పటి నుండి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించి చెప్పేందుకు వారిని చైతన్యవంతులుగా చేసేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగల్ విండో చైర్మన్లు డైరక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎలిగేడు మండల ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

-ఓడిబియ్యం సమర్పించిన మహిళలు
-యజ్ఞ పూర్ణహృతి చేసిన అర్చకులు
-ఆలయంలో బలిహరణ వేడుకలు,స్వామి వారి పల్లకి సేవ
-ఆలయ కమిటీ, అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం
-స్వామి వారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్న భక్తులు





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (09) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్ గ్రామంలో ప్రతి సవత్సరం వార్షికంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతాయి. బుధవారం గ్రామస్తులు దాతల సహకారం తో దేవలయకమిటీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యణం ఎర్పాట్లు చేయగా బండలింగాపుర్ వాస్తవ్యులు యజ్ఞ అర్చకులు చక్రపాణి మాదవ చార్యులు ల కరకములచే స్వామి వారి కళ్యణం జరిగింది. ముదు రోజులు గా స్వామి వారి అలయం లో లోక కళ్యణం కోసం జరుగుతున్న యజ్ఞం పుర్ణహృతి చేశారు.అనతరం అలయం లో అలయ బలిహరణ కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేక పల్లకి లో బజాబజంత్రిలతో ఎదుర్కొంటుప్రత్యేక కల్యాణ మండపంలో కోలువుదిర్చి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మల కు కళ్యణం నిర్వహించారు. కళ్యణం అనతరం మహిళలు ఓడిబియ్యం సమర్పించారు.మహిళలు కుంకుమ అర్చన చేశారు. కళ్యాణ వేడుకలలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజమ్మ దంపతులు పాల్గొన్ని ప్రత్యేక పుజలు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక మెక్కులు చెల్లించుకున్నారు. దేవలయ కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమం లో మాజీ సర్పంచ్ సోమ ప్రభాకర్ ,ఆలయ అర్చకులు డింగిరి లక్ష్మణమూర్తి చార్యులు, దేవస్థాన కమిటీ చైర్మన్ బండి పెద్దగంగారెడ్డి ,మట్టెల లక్ష్మణ్, సంఘ నవిన్ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 9 :** ఈదురు గాలులు , భారీ వర్షాల ప్రభావంతో విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని జగిత్యాల సర్కిల్ సూపెరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నప్పుడు తడిసిన విద్యుత్ స్తంభాల స్టేవైరు, సపోర్టు వైరును మరియు స్తంభాలను , తడిచిన విద్యుత్ ఉపకరణాలను తాకరాదని, తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు. గమనించిన వెంటనే సంభందిత విద్యుత్ సిబ్బందికి తెలియజేయాల న్నారు. బట్టలు ఆరవేసే జి.ఐ దండెము వైర్ల పై నుండి విద్యుత్ వైర్లు వెల్లడం వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలన్నారు. ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగిం చినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయని, కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగాఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగు తాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు, ఫుట్ వాల్వ్ లు అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చన్నారు. రైతులు, వినియోగదారులు స్వయంగా తమ సొంత కరెంట్ పనులను చేసు కోకూడదని అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేశారు. పశువుల యాజమానులు పశువులను మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు , స్థంబాలు దగ్గరి కి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు వ్యవసాయ మోటార్లకు మరియు గృహాలలో అతుకులు లేని సర్వీసు వైరును మాత్రమే ఉపయోగించాలని, సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరారు. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమా దం సంభవించిన వ్యక్తిని ముట్టు కోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారమన్నారు. విద్యుత్ అంతరాయానికి సంబంధించిన సమస్యలు ఉంటే ప్రజలు వాటి పరిష్కారం కోసం విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు.

# స్థానిక ఎన్నికలలో విజయమే లక్ష్యంగా పనిచేయాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 9 :** రాబోయే స్థానిక ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ప్రతిఒక్క కార్యకర్త పనిచేయాలని భారతీయ జనతా పార్టీ మెట్ పల్లి మండల అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డీ భాజపా కార్యకర్తలకు సూచించారు.భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర శాఖ సూచన మేరకు బుధవారం మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాజు పాల్ రెడ్డి అధ్యక్షతన మండలంలోని వెల్లుల్ల గ్రామంలో క్రియాశీల కార్యకర్తలతో సన్నాహక సమావేశన్ని నిర్వహించారు.ఈ మేరకు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కూడా పనిచేయాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలోని పేద ప్రజల సంక్షేమం కోసం దేశ అభివృద్ధి కోసం తీసుకుంటున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి వివరిం చాలని కోరారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో ఈ దేశాన్ని పట్టి పీడిస్తున్న దీర్ఘకాలిక సమస్యలైనటువంటి రామమందిర నిర్మాణం,ఆర్టికల్ 370 రద్దు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు లాంటి అనేక సమస్యలను పరిష్కరించరని ముఖ్యంగా రైతుల చిరకాల స్వప్నమైనటువంటి పసుపు బోర్డుని నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ చొరవతో సకారమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు పీసు రాజేందర్,మారు జనార్ధన్,ఏలేటి శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, పులి సంజీవ్, మారంపల్లి శ్రీనివాస్, గంట రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నాయకులకు సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 09 :** మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్ లను మెట్లచిట్టాపూర్ విడిసి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మీరు న్యాయపరంగానే కాకుండా సామాజికంగా కూడా చేసిన సేవలు వృధాపోలేవని అన్నారు.ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు దండిక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అమ్మిగల్లా ఆంజనేయులు, కోశాధికారి సదిరెం పెద్ద గంగారాం, నాయకులు గడ్డం పెద్ద సాయిలు,ఎల్ల నరసయ్య,రాజారపు రాజన్న, తంగళ్ళపల్లి సాయిలు, చింతకుంట శంకర్, పులి సంజీవ్ పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్లాంట్ అందజేత



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 9 :** గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మండల విద్యాధికారిణి, ప్రధానోపాధ్యాయురాలు జమునదేవి తన వంతుగా బుధవారం రూ.40 వేల విలువ చేసే వాటర్ ప్లాంట్ను అందించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పదేళ్లుగా జిల్లా పరిషత్ పాఠశాలలో పని చేస్తున్నానని, జూన్ మాసంలో పదవి విరమణ పొందనున్న సందర్భంగా తాను పాఠశాల, విద్యార్థులకు తాగునీటి సదుపాయం కల్పించాలనే సంకల్పంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశానన్నారు.అనంతరం ఎంఈవో జమునదేవిని ఉపాధ్యాయులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, కరుణాకర్, సుధాకర్, రాజేశం, హరికృష్ణ, సత్య, రవీందర్, బాలచంద్రుడు, కుమారస్వామి, చంద్రశేఖర్, శరత్ చందర్, విజయ, స్రవంతి, నందయ్య, రాజనర్సయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి




**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 9 :** అంబేద్కర్ ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పార్టీ మండల అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి అన్నారు.బుధవారం మండలంలోనీ రామలచ్చక్కపేట,ఏఏస్ఆర్ తండా,రంగారావుపేట్ గ్రామలలో స్థానిక నాయకులతో కలిసి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ సంరక్షణ పాదయాత్ర చేపట్టారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేసి పాదయాత్ర చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,సేవ దళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్,మాజీ సర్పంచ్ కాసిం,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రాజారెడ్డి,అల్లూరి సురేందర్ రెడ్డి,లక్ష్మారెడ్డి,గంగాధర్ ,రాజేష్ ,ప్రభాకర్ ,దాసు,మోహన్ రావు,అంజయ్య,రాజు ,కొమ్మల సంతోష్ ,పొట్ట ప్రేమ్ ,తదితరులు పాల్గొన్నారు.

# డా. సంజయ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

**-దొంగరాత్రి కాంగ్రెస్ కండువా కప్పుకున్నది వాస్తవం కాదా..?**

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 9 :** ప్రజల తీర్పు,కార్య కార్యకర్తల శ్రమను లెక్కచేయకుండా ఒక పార్టీనుంచి గెలిచి స్వలాభం కోసం మరో పార్టీలోకి వెళ్లిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దమ్ముంటే రాజీనామా చేసి ప్రజల తీర్పును కోరాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డాక్టర్ భోగ శ్రావణి సవాల్ విసిరారు. జగిత్యాల కమల నిలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. జీవన్ రెడ్డి టీడీపీకి, మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి, రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారనీ శ్రావణి తెలిపారు.తాను జగిత్యాల మున్సిపల్ చైర్మన్ పదవికి, అధికార టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ప్రతిపక్ష బిజెపి పార్టీలో గౌరవప్రదంగా చేరాననీ శ్రావణి గుర్తు చేశారు.మరి మీరు దొంగ రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారనీ చెబుతూ కార్యకర్తలు, నాయకులకు చెప్పకుండా బీఆర్ఎస్ ను వీడడం న్యాయమేనా అని ప్రశ్నించారు. 2018లో లక్ష ఓట్లు వచ్చాయనీ గర్వంగా చెప్పుకున్నారు కదా, 2023 లో 40వేల ఓట్లు ఎందుకు తగ్గాయని, కోట్లు ఖర్చు పెడితే 8శాతం ఓట్ల తేడాతో గెలిచారు.మరి అప్పటికీ ఇప్పటికీ ఓట్ల శాతం ఎందుకు తగ్గిందనీ నిలదీశారు.మీరు అనుభవిస్తున్న పదవి ప్రజల బిక్ష, నిన్ను నమ్మిన కార్యకర్తల కష్టం, మిమ్మల్ని గెలిపించిన నాయకులు జైలులో ఉంటే వాళ్ళను మర్చిపోయి దొంగరాత్రి బిల్లుల కోసం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నీతులు మాట్లాడడం హాస్యాస్పద మన్నారు. నమ్మిన వారి ఆత్మ గౌరవాన్ని పార్టీ కార్యకర్తల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీకి తాకట్టు పెట్టి నసంజయ్ కుమార్ ది తెరిచినా పుస్తకం కాదు రాక్షస పాలన అంటూ ఎమ్మెల్యే తీరుపై శ్రావణి మండిపడ్డారు.జగిత్యాలలో కక్ష సాధింపు రాజకీయాలు చేయడం మీతోనే సాధ్యమన్నారు.2017లో భూమి పూజ చేసిన డబుల్ ఇల్లు ఇప్పటివరకు పూర్తి కాలేదనీ,మీ బంధువులే కదా కాంట్రాక్టర్లు ఎందుకు చేయలేదో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు.4 వేల నుండి 43 వేల ఓట్లు మా కార్యకర్తల కష్టం, పార్టీ సపోర్ట్, ప్రజలు దీవించి ఇచ్చిన గౌరవప్రదమైన తీర్పు అని శ్రావణి అన్నారు.స్థానం గురించి మాట్లాడుతున్నా ఎమ్మెల్యే ప్రజలు మీపై అభిప్రాయం ఇటీవల జరిగిన సర్వేలో మిమ్మల్ని 108వ స్థానంలో ఉంచారనీ అది గుర్తుపెట్టుకుని మాట్లాడండనీ హితవు పలికారు. బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ లో ఏ పార్టీ నుండి టికెట్ తెచ్చుకుంటావో, తాను బిజెపి తరపున నిలుచుంటా, పోటీ చేస్తా, ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం రా అని శ్రావణి ఎమ్మెల్యే కు సవాల్ చేశారు. ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తున్నా జగిత్యాల ప్రజలు ఎమ్మెల్యేకి రాబోయే కాలంలో తగిన బుద్ధి చెబుతారనీ శ్రావణి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న,మహిళ మోర్చా ప్రదాన కార్యదర్శి సాంబరి కళావతి, మహిళ మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, పట్టణ ఉపాధ్యక్షులు పవన్ సింగ్, సింగం పద్మ, కాశెట్టి తిరుపతి, గడ్డల లక్ష్మి ఇట్యాల రాము, నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బందికి శిక్షణా తరగతులు

**-లైన్ క్లియరెన్స్ - యాప్ పై అవగాహనా సదస్సు**




**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 9 :** క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ సిబ్బంది విద్యుత్ ప్రమాదాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని లైన్ లలో పనిచేస్తున్నపుడు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని తమ ప్రాణాలను రక్షించుకోవాలని శిక్షణా తరగతుల సందర్భంగా మెట్ పల్లి డీఈ గంగారాం పేర్కొన్నారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి నూతనంగా ఆవిష్కరించిన ఎల్.సీ- యాప్ ( లైన్ క్లియరెన్స్- అప్లికేషన్) పై డివిజన్ స్థాయి అవగాహనా సదస్సు మెట్ పల్లి లో నిర్వహించి సిబ్బందికి ఎల్సీడీ ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ నిచ్చారు.గతంలో ఒక ఫీడర్ పై పని చేయాలంటే సంబంధిత సబ్స్టేషన్ ఆపరేటర్ ను ఫోన్ లో సంప్రదించి క్షేత్ర స్థాయి సిబ్బంది లైన్ క్లియరెన్స్ తీసుకునేవారు. కొన్ని సందర్భాల్లో ఒక ఫీడర్ కు బదులు మరో ఫీడర్ బందు చేయడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగి సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. వీటన్నిటినీ అధిగమించడానికి ఎల్సీ యాప్ ద్వారా సంబంధిత సిబ్బంది రిక్వెస్ట్ పెడితే ఆ ఫీడర్ పై చేయబోయే పని ఏమిటి, ఎంత సమయం బందు చేయాలి, ఆ ప్రదేశం ఫొటో అప్ లోడ్ చేస్తే, ఆ ఫీడర్ మొదలయ్యే సబ్స్టేషన్ ఆపరేటర్ బ్రేకర్ ట్రిప్ చేసి, ఐసోలేటర్ తెరిచిన ఫోటో అప్ లోడ్ చేస్తే పనికి ఉపక్రమించాలి. మరియు ఆ ఫీడర్ కింద మరేదైనా ఫీడర్ అడ్డంగా వెళ్తే ఆ రెండవ ఫీడర్ ను కూడా బందు చేస్తారు. మరియు ఆ ఫీడర్ పోయే మార్గంలో లైన్ ల మధ్య సరియైన నిడివి లేని దుర్బలమైన స్థానాలు కూడా పరిగణలోకి తీసుకుంటారు. ముఖ్యంగా ఈ పని ఆ సెక్షన్ లో పని చేసే సిబ్బంది అందరూ భాగస్వాములై, జట్టు స్ఫూర్తితో బాధ్యతగా పని చేస్తారు. లైన్ క్లియరెన్స్ గంట కంటే ఎక్కువ సమయం కోరితే ఏఈ అనుమతి తీసుకోవాలి. ఈ యాప్ సమర్థ నిర్వహణకు అన్ని సబ్స్టేషన్ లకు ఆండ్రాయిడ్ ఫోన్ లు సరఫరా చేస్తామని డీఈ గంగారాం తెలిపారు. ఇలా ప్రతీ విపత్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే లైన్ బందు చేయబడుతుంది. చీటికి మాటికి, ఎవరు పడితే వారు ఫీడర్ లు బందు చేయరాదు. తద్వారా విద్యుత్ అంతరాయాలు తగ్గుతాయి. ఇక నుండి ఏ ఒక్కరి ప్రాణం పోకూడదని, అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే లైన్ ల నిర్వహణ పనులు చేయాలని, ప్రమాదాలను సున్నా స్థాయికి తీసుకు రావడమే విద్యుత్ సంస్థ లక్ష్యమని డీఈ గంగారాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ లు మనోహర్, హరీష్, అంజన్ రావ్, రఘుపతి, ఏఈ లు, సబ్ ఇంజనీర్లు, క్షేత్ర స్థాయి సిబ్బంది సుమారు 200 మంది పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 9 :** ధర్మపురి పట్టణంలోని నంది చౌక్ వద్ద ఎన్ఎస్ యుఐ 55 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ యుఐ జెండా ఎగరవేసి, కేక్ కట్ చేశారు. నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఇంచార్జ్ యశోదా జశ్వంత్ మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల కోసం ఎన్ఎస్ యుఐ పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉందని, విద్యార్థులకు న్యాయం చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రాందేని మొగిలి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అప్పం తిరుపతి టౌన్ ఇంచార్జ్ భూపతి విగ్నేష్ కాంగ్రెస్ నాయకులు మల్లేష్, బొల్లారపు పోచయ్య,రాపర్తి సాయికిరణ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాశెట్టి రాజేష్, ఎన్ఎస్




యుఐ కార్యకర్తలు.ముజేమి, ఆశిర్, సమీర్, అజీమ్, ఆకాష్,కోరుట్లసాయి, విశాల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కుంగ్-పూ బెల్టుల ప్రధానం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 9 :** ధర్మపురి పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు కుంగ్ -పూ లో ప్రతిభ కనబర్చి యెలో బెల్టులు సాధించినట్లు ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. రాణి లక్ష్మీభాయ్ ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బాలికలకు 3 నెలలపాటు కుంగ్ పూ లో శిక్షణ అందించినట్లు తెలిపారు.ఈసందర్భంగా ప్రతిభ కనబరిచిన 8 మంది విద్యార్థులకు డ్రాగన్ స్వార్డ్ కుంగ్ పూ అకాడమీ ఆధ్వర్యంలో బెల్టులు ,సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి,పిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ భారతి, కుంగ్ పూ కోచ్ కస్తూరి ప్రవీణ్,ఉపాధ్యాయులు అభినందించారు.

## గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 9 :** ధర్మపురి శివారులోని అక్క పెల్లి రాజరాజేశ్వర ఆలయ సమీపంలో గల గోరిలా వాగులో సుమారు 65 నుంచి 70 సంవత్సరాల వయస్సు గల వృద్ధ మహిళ శవం వాగులో పడి మృతి చెందనట్లు తెలిపారు. మహిళ ఆచూకీ తెలిసిన వారు వివరాలకై ధర్మపురి పోలీస్ స్టేషన్ ఎస్ఐ 8712656824 నెంబర్ సంప్రదించాలని ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.

## చిల్వా కోడూర్ అంగన్వాడీలో పోషణ పక్షం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 9 :** గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో బుధవారం పోషణ పక్షం నిర్వహించారు. ముందుగా గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. బాలింతలకు రెండు సంవత్సరాలకు పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జానకి మాట్లాడుతూ పిల్లలకు ముర్రిపాలు అతి శ్రేష్టమని , చిన్నారులకు 6 నెలలు వచ్చేవరకు ముర్రిపాలే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడిలు నర్మదా, లావణ్య, భవాని హెల్త్ సూపర్వైజర్ సత్యనారాయణ, ఏఎన్ఎం సుమలత, వివో వాణి ఆశా వర్కర్ వకుళ ఆయా జమున తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో పిల్లల ఎదుగుదల



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 9 :** పోషక విలువలు గల ఆహారం అందిస్తేనే చిన్నారుల్లో ఎదుగుదల ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ షమీ సుల్తాన పేర్కొన్నారు.బుధవారం మండలంలోని పెద్దపూర్ గ్రామాల్లో పోషకపక్షం లో భాగంగా ఇంటింటికీ వెళ్లి గర్భిణీ బాలింతల గృహ సందర్శన చేస్తూ పౌష్టికాహార ప్రాముఖ్యత వివరించారు.గర్భిణీ,బాలంతల ఆరోగ్యం పట్ల భర్తలకు వివరిస్తూ వారు ఎత్తు,బరువు కొలతలు నమోదు చేసుకున్నారు.అంగన్వాడీ టీచర్స్,ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 9 :** ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి అని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు. బుధవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య ఆధ్వర్యంలో ఎన్.టీ.పి.సి, లోని మహిళా స్వశక్తి సంఘము లోని మహిళలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ



సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, మరియు సి.ఓ శ్వేత, అధ్యక్షురాలు తిరుమల, ఆర్.పి ధనలక్ష్మి మరియు మహిళలు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన బిజెపిని బలోపేతం చేయాలి

**-బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 8 :** ప్రతి గ్రామంలో బిజెపి బలోపేతం చేయాలని పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు.మంథని అసెంబ్లీ కమన్ పూర్ మండల కేంద్రంలోని అధివరహస్వామి దేవాలయం వద్ద బుధవారం



నిర్వహించిన బీజేపీ మండల స్థాయి క్రియాశీల,ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీజేపీ పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వరకు ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేయాలని అన్నారు. కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి మరియు కమాన్ పూర్ మండల్ అధ్యక్షులు కొయ్యడ సతీష్ సీనియర్ నాయకులు మచ్చగిరి రాము మట్ట శంకర్ జంగాపల్లి అజయ్ మల్లారపు అరుణ్ కుమార్ బర్ల సది విశ్వతేజ పెల్లి చంద్రయ్య శరత్ జంగపల్లి శేఖర్ ఆసం శ్రీనివాస్ లక్ష్మణ స్వామి రాయలింగు భాను ప్రసాద్ దండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్‌లో ముందస్తు బడిబాట

**చురకలు విలేఖరి,కరీంనగర్ ఏప్రిల్ 09 :** బోయినపల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం నుండి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామం లో బడి ఈడు పిల్లలు ఎంతమంది ఉన్నారని గుర్తించి వారి వారి ఇండల్లోకి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల జరిగే లాభాలు, విద్యార్థులకు ప్రభుత్వ నుంచి వచ్చే సదుపాయాలను గురించి పాఠ శాల ఉపాధ్యాయ బృందం వివరించారు



. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత భోజన సౌకర్యంతో పాటు పాఠ్యపుస్తకాలను, దుస్తులను అందజేస్తుందని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించారని, ఇట్టి అవకాశాలను గ్రామస్తులు వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి, ప్రైవేట్ పాఠశాలలను వెళ్లకుండా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల వైపు మళ్లించి పాఠశాల అభివృద్ధికి దోహదపడాలని , ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధన కొనసాగుతుందని, మంచి ప్రతిభగల ఉపాధ్యాయులు తమ పాఠశాలలో పనిచేస్తున్నారని హెచ్ఎం శ్రీనివాస్ కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం మల్లేశం, శ్రీనివాస్, సురేందర్ రెడ్డి ,మధుసూదన్, మోహనకృష్ణ, పిడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ ,డీజిల్ ,గ్యాస్ పై పెంచిన ధరలు వెంటనే తగ్గించాలి

చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 09 : పెట్రోల్ డీజిల్ గ్యాస్ సిలిండర్ పై పెంచిన ధరలకు నిరసనగా బుధవారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం డిజిల్ పెట్రోల్ 2రూ..గ్యాస్ సిలిండర్ 50 రూ .. పెంచడం వల్ల ప్రజలకు నిత్యవసర సరుకులు ధరలు పెరిగే ప్రమాదం ఉందని దీంతో సామాన్య ప్రజల్లో కుటుంబ పై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని లేనియెడల ప్రజల తగిన గుణపాఠం చెప్పే రోజులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలోఎండి సాహెబ్ హుసేన్, గంగాడి తిరుపతి రెడ్డి,సిద్ధపల్లి మహిపాల్ రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఉయ్యాల నాగరాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సునీల్,సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు శీలం సురేందర్ రెడ్డి, చింతల హరీష్ రెడ్డి, పోతరవేన సతీష్ యాదవ్, ఈదునూరి పైడి కుమార్



,సుఖాసి యాదగిరి,వోరం శ్రీనివాస్, అడిగొప్పల సంపత్, ఉయ్యాల రాజు, జగన్ రెడ్డి, మోటం శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# టిడిపి సభ్యత్వం కార్డుల పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 9 :** పెద్దపెల్లి జిల్లా.లో బుధవారంనాడు పెద్దపల్లి కేంద్రంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యత్ కార్డును తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అందజేశారు. తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి తెలుగుదేశం పార్టీ 100 రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ కలదని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కోళ్ల కిషన్ రావు కొప్పుల మురళి పెరిక శ్రీనివాస్ విక్రమ్ పెరిక సుధాకర్ కోరపుసాది కుక్క శంకర్ జ్యోతి బొంకూరి శ్రీధర్ అస్లాం ఇతర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# ఏకాంత సేవతో ముగిసిన శ్రీ సీతా రామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 09 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ఏకాంత సేవతో ముగిశాయి ఉదయం శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను పెద్ద రథంపై ఉంచి గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు మహిళలు అధిక సంఖ్యలో మంగళ హారతులు సమర్పించి భక్తి పాటలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు స్వామివారి రథం ముందు బలిహరణం చేసి రథాన్ని అలంకరించారు మధ్యాహ్నం పూర్ణాహుతి చక్రస్నానం నాగవల్లి పుష్పయాగం దేవతా ఉద్వాసన గ్రామబలిని అర్చకులు వేణుగోపాల చారి నవీన్ చారి నిర్వహించారు శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు ఎక్కడ లోటుపాట్లు రాకుండా పూర్తిస్థాయి ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మోతే లక్ష్మారెడ్డి తెలిపారు డిప్యూటీ తాసిల్దార్ ఎలుసాని ప్రవీణ్ కుమార్ లింగాల వెంకట్ రాజు.పల్లె రాజుచింతాల రాకేష్ స్వామి రథానికి సుమారు 20 వేల రూపాయలతో పువ్వులతో అలంకరించారు వచ్చిన భక్తులకు పొన్నాల రాములు అన్నదానం చేశారు స్వామివారి రథోత్సవంలో గ్రామ ప్రజలందరూ పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటినర్సయ్య మాజీసర్పంచ్ నిమ్మ లక్ష్మీనారాయణ రెడ్డి లద్దునూరి హనుమాన్లు దుబ్బ విశ్వనాథం,బుచ్చిరెడ్డి,ఇప్పపూల లక్ష్మణ్, సుధాకర్ రెడ్డి నల్ల పరుశరాములురెడ్డి,మోహన్ రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

# యాదవ సంఘం అధ్యక్షుడు తండ్రి ప్రథమ వర్ధంతి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 8 :** కమాన్ పూర్ మండల యాదవ సంఘం అధ్యక్షుడు, సెంటినరీ కాలనీ వాణి సెకండరీ పాఠశాల పిఈటి బుద్దుల తిరుపతి యాదవ్, సింగరేణి ఉద్యోగి పరశురాములు యాదవ్, లెక్చరర్ బుద్దుల రవి యాదవ్ తండ్రి ఐలయ్య ప్రథమ వర్ధంతి జూలపల్లి గ్రామంలో నిర్వహించారు. పలువురు నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూదుల ఐలయ్య, పివీరావు, తన్నీరు ప్రదీప్, వినోద్ నాయక్, ఇజ్జగిరి సంపత్, లైన్ మెన్ కలవేన ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

# ముద్దసాని దామోదర్ రెడ్డి సేవలు మరువలేనివి

**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 09 :**

ముద్దసాని సేవలు మరువలేనివి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. నివాళులు అర్పించిన రైతుప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు. కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకొని ,అర్ధ రాత్రి వరకు సామాన్య ప్రజలతో మమేకమై వారి సమస్యలు పరిష్కరానికి, ఉమ్మడి జిల్లా అభివృద్ధికి, రైతుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేసిన ముద్దసాని సేవలు మరువ లేనివి అని ప్రజా సంఘాల జాతీయ



అధ్యక్షుడు, ముద్దసాని ప్రియ శిష్యుడు పోలాడి రామారావు అన్నారు. కీ. శే. ముద్దసాని దామోదర్ రెడ్డి 13 వ వర్ధంతి సందర్భంగా నగరంలో నిర్వ హించిన కార్యక్రమంలో నాయకుల తో కలిసి రామారావు ఘనంగా నివాళులు అర్పించారు.మూడు సార్లు మంత్రిగా, కరీంనగర్ జిల్లా ఇప్పటి హుజురాబాద్ అప్పటి కమలాపూర్ నియోజకవర్గం నుండి వరుసగా 4 సార్లు ఎం ఎల్ ఏ గా దామోదర్ రెడ్డి గెలుపొంది అధికార పక్షం లో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా ఉమ్మడి జిల్లా అభివృద్ధికి, రైతాంగ సమస్యల పరిష్కారానికి,నియోజక వర్గ అభివృద్ధికి ముద్దసాని దామోదర్ రెడ్డి విశేషంగా కృషి చేసి జిల్లా టైగర్ గా కార్యకర్తలు సామాన్య ప్రజలు పిలుచు కొని తమ అభిమానాన్ని చాటుకునే వారని రామారావు గుర్తు చేశారు. అటువంటి నాయకులు నేడు అరుదు అని పోలాడి రామారావు కొనియాడారు. ముద్దసాని విగ్రహాన్ని సదాశివపల్లి తీగల వంతెన కూడలి లో నిర్మించుటకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి జీవో జారీ చేయడం హర్షనీయమని రామారావు ఆనందం వ్యక్తం చేశారు.

## ఉచిత కంటి పరీక్షలు చేసుకొన్న వారికి బ్రెడ్ పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 9 :**

రామగిరి మండలం లద్నపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ వనం రామచంద్రరావు గౌడ్, కాంగ్రెస్ అసెంబ్లీ యూత్ కన్వీనర్ బర్ల శ్రీనివాస్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరీకాలని మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 103 మంది పాల్గొనగా అందులో డాక్టర్ ప్రభాకర్ మరియు డాక్టర్ శరణ్య యాదవ్ గారు పరీక్షలు నిర్వహించిన అనంతరం 25 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉందని గుర్తించి వారిని ఉచిత రవాణా సౌకర్యం కల్పించి , అన్ని సౌకర్యాలు కల్పించి రేకుర్తి హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది ఈరోజు ఆపరేషన్ పూర్తి చేసుకున్న అనంతరం తిరిగి వారి గ్రామానికి చేరుకున్న సందర్భంగా వారినీ కలిసి ఆపరేషన్ జరిగిన విధానాన్ని తెలుసుకొని, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పి వారికి బ్రెడ్ ప్యాకెట్స్ అందివ్వడం జరిగింది అనంతరం క్లబ్ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ధీటుగా కంటి ఆపరేషన్ రెకుర్తి హాస్పటల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుంది. ఆపరేషన్ చేయించుకున్న వారు మరి సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది, పేదవారికి సహాయం చేయడానికి ఏ చిన్న అవకాశం దొరికిన లయన్స్ క్లబ్ సద్వినియోగం చేసుకొని సహాయం చేయడంలో ముందుంటుందని తెలిపారు. మీ గ్రామంలో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే లయన్స్ క్లబ్ ను సంప్రదించాలని కోరారు.ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ సిదుర సురేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, గుడిసెల సంతోష్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# జైశ్రీరామ్ అంటే కడుపు నిండదు

**-పిల్లలను అననివ్వద్దు అని చెప్పిన కల్వకుంట్ల తారక రామారావు క్షమాపణ చెప్పాలి**

**-భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 09 :** జైశ్రీరామ్ అంటే కడుపు నిండదు. పిల్లలను అననివ్వద్దు అని చెప్పిన కల్వకుంట్ల తారక రామారావు భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం నిర్మాణానికి బిఆర్ఎస్పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు సహకరించలేదని అయోధ్య రామమందిరం ప్రతిష్టా కార్యక్రమానికి పోలేదన్నారు.మన ఊరిలో రామ మందిరం ఉంది కదా అయోధ్య రామ మందిరం ఎందుకని ఎన్నోసార్లు హిందువుల మనోభావాలు దిబ్బ తీసే విధంగా మాట్లాడాడని అయోధ్య అక్షింతల విషయంలో రేషన్ బియ్యం అని వెటకారంగా కేటీఆర్ మాట్లాడినాడని ఆయన గుర్తు చేశారు.ఓటు బ్యాంకు రాజకీయాలకు అలవాటు పడిన బిఆర్ఎస్ పార్టీ హనుమాన్ దీక్ష పరులకు భయపడి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణ భవన్లో భయపడి హనుమాన్ స్వాములకు బుధవారం బిక్ష పెట్టాడని తాము భావిస్తున్నామన్నారు.ఇప్పటికైనా తప్పు తెలుసుకొని రామభక్తులకు క్షమాపణ చెప్పిఉంటే బాగుండునని భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి అన్నారు.మీ పార్టీ ఆఫీస్కు హనుమాన్ స్వాములను పిలిపించుకొని బిక్షపెట్టడం పెట్టడం సరికాదన్నారు.అదే మన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రామాలయ గుడిలో స్వాములకు బిక్ష పెట్టి స్వాములు అందరి ముందు



ముక్కు నేలకు రాసినట్లయితే రామ భక్తులు హనుమాన్ స్వాములు కేటీఆర్ను క్షమిస్తారేమో నీ కపట ప్రేమను ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు.అయోధ్య కు వెళ్లి రామున్ని దర్శించుకుని రాములవారి గుడిలో ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పితే బాగుంటుందని భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి అన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 09 :**

తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె,అంకుసాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నేతలు మందాటి తిరుపతి యాదవ్,అంజన్న, ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జై బాపు,,,, జై భీమ్,,, జై సంవీదాన్,,,కార్యక్రమం లో బాగంగా చేపట్టిన రాజ్యంగా పరిరక్షణ యాత్రలో కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు ,గ్రామస్థులు పాల్గొన్నారు.ఆయా గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించి గ్రామస్థులతో కలిసి నాయకులు కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు టోనీ మాట్లాడుతూఅంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలలో ఐక్యత సాధించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నమన్నారుపార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ను,రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అవమానించిందని ఆరోపించారు.




రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేశారన్నారు వారు మండిపడ్డారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడు కుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.రాజ్యాంగాన్ని విచ్చినం చేయాలన్న బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని వెల్లడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటిలకు అమలు చేస్తూ సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తుందనీ మాట్లాడిన నేతలు .గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దోపిడే ధ్యేయంగా సాగిన పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధి జోడెద్దుల బండిలా పరుగులు పెడుతున్నాయన్నారు.ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ధర్మపురి మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరడం ఖాయం

**చురకలు ప్రతి నిధి,ధర్మపురి, ఏప్రిల్, 09 :** బిజెపి ఆవిర్భావ వారోత్సవ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో క్రియాశీల కార్యకర్తల సమావేశం స్థానిక కర్నె అక్కపెల్లి కళ్యాణమండపంలో జరిగింది.ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ సమాజాన్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో బంగపాటు తప్పదని రాబోవు మున్సిపాలిటీ ఎన్నికల్లో ధర్మపురి మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ అసెంబ్లీ మాజీ కన్వీనర్ కస్తూరి సత్యములు అన్నారు.వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ తన పదేళ్ల పరిపాలనలో 6 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక స్థితిని



అధోగతి పాలు చేసిందని నేటి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అడ్డగోలు హామీలతో తెలంగాణను మోసం చేసిందని పేర్కొన్నారు.నరేంద్ర మోడీ నాయ కత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచిం చారు. వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ తన పదేళ్ల పరిపాలనలో 6 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక స్థితిని



అధోగతి పాలు చేసిందని నేటి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అడ్డగోలు హామీలతో తెలంగాణను మోసం చేసిందని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్, అసెంబ్లీ మాజీ కన్వీనర్ కస్తూరి సత్యం, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, కో కన్వీనర్ బండారి లక్ష్మణ్, మంచే రాజేష్, మాజీ అధ్యక్షులు బెజ్జారపు లవన్, సినియర్ నాయకులు పోగుల గుండాన్న , నార వేణి మూర్తి తిరుమందాస్ సత్యనారాయణ, అప్పం మల్లేష్, సంఘీ మాధవ్, మండలోజీ సూరజ్ ,శ్యామ్ రావు నాగులు, స్తంభంకాడి శ్యాం, ఠాగూర్ రాకేష్, కా శెట్టి హరీష్, కాశెట్టి శివ సాయి, కట్కం ప్రవీణ్,బొల్లారపు ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని హేళన చేసిన వారిని ఉపేక్షించవద్దు

**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 09 :** ఏఐసిసి ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన జై బాపు,జై భీమ్,జైసంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ను బుధవారం కిష్టంపేట, రెడ్డిపల్లి, వల్బాపూర్, నర్సింగాపూర్, కనపర్తి, గ్రామాలలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు.స్వాతంత్రం తీసుకువచ్చిన గాంధీజీ కలలుకన్న స్వరాజ్యాన్ని బీజేపీ విచ్ఛిన్నం చేస్తుందని, బీజేపీ నాయకులు అవహేళన చేస్తున్నారని వీటిని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ వాడ,వాడలా గ్రామ,గ్రామాన



రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు శ్రీకారం చుట్టిందనీ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అది కాంగ్రెస్ తోనే సాధ్యమని అని,బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని,పేదల రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఎండి సాహెబ్ హుసేన్ ,గంగాడి తిరుపతి రెడ్డి,కోమ్మిడి రాకేష్ రెడ్డి,సిద్ధపల్లి మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి , చిన్నాల ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఆలేటి శ్రీపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సునీల్, సతీష్, శ్రీపతి రెడ్డి, రషీద్,గెల్లు శ్రీనివాస్ యాదవ్, పత్తి సమ్మిరెడ్డి, రమేష్, పర్లపల్లి ప్రసాద్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రియాశీల సభ్యుల సమావేశం

**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 09 :** బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో క్రియశీల సభ్యుల సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిధిగా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు పాల్గొని మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా వారం రోజులపాటు సేవ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు



తీసుకొచ్చారన్నారు.దేశభద్రత , రక్షణ విషయంలో రాజి లేకుండా శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పారన్నారు.ఈ దేశం కోసం సమాజం కోసం 18 గంటలు నేర్విరామంగా కష్టపడుతూ దేశాన్ని ఉన్నతమైన స్థితికి తీసుకురావడానికి సాయ శక్తుల కష్టపడుతున్నారని తెలియజేశారు. అదే విధంగా మహనీయుల స్ఫూర్తి తీసుకొని నాయకులు కార్యకర్తలందరూ కష్టపడి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లి సమాయత్తం చేస్తే కచ్చితంగా రానున్న వీణవంక గ్రామపంచాయతీ ఎన్నికలలో కాషాయ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,మాజీ మండలం అధ్యక్షులు ఆదిరెడ్డి,వినోద్,ఆలేటి శ్రీనివాస్ రెడ్డి,ముత్యాల రవీందర్ ,బొంగిని సదానందం,గోపి, వీరాస్వామి. ఉడుత కుమార్ ,నాని, స్వామి, తిరుమల్ పాల్గొన్నారు.

## మల్లన్న విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 9 :** మేడిపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న మల్లన్న దేవాలయంలో వచ్చేనెల మొదటి వారంలో పలు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా టీపిసిసి నాయకులు ,వెంకటరావు పేట మాజీ సర్పంచ్ ,హై కోర్టు న్యాయవాది కొమిరెడ్డి లింగారెడ్డిలను సంఘ నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మల్లన్న దేవాలయ కమిటీ అధ్యక్షులు పంచాయతీ జలంధర్, మాజీ ఎంపిటిసి గుండెల నాగేష్, గుండెల జలెంధర్, పంచాయతీ స్వామి, బైరి ప్రణయ్, హేమంత్, శ్రీకాంత్, విజయ్ యాదవ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పాత్రికేయునికి విప్ పరామర్శ



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 9 :** ధర్మపురి సీనియర్ పాత్రికేయుడు చిలుముల రాజేందర్ మాతమూర్తి లక్ష్మీ గత శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ రాజేందర్ స్వగ్రామం రామడుగు మండలం రుద్రారం వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయన వెంట ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ నాయకులు వేముల రాజేశ్, సింహారాజు ప్రసాద్, అసెట్టి శ్రీనివాస్,ఒజ్జల లక్ష్మణ్ తదితరులున్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయుల స్పాట్ బకాయిలు చెల్లించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 9 :** గత సంవత్సరం జగిత్యాల జిల్లాలో ఎస్ఎస్సి జవాబు పత్రాలు మూల్యాంకనం చేసిన కేజీబీవీ ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాముకు పిఆర్టియు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్ నాథ్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా విద్యాధికారి రామును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 9 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొడిశెలపేట చెందిన అల్లె లచ్చయ్య58,అను వ్యక్తి కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స చేయించుకున్నప్పటికి బాగు కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, గమనించిన కుటుంబ సభ్యులు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుడుకి కుమారుడు 20, కుమార్తె18ఉన్నారు. భార్య అల్లె విజయ పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ ఉమాసాగర్ తెలిపారు.

## స్ఫూర్తి పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 8 :** వసుంధర విజ్ఞాన వికాస మండలి 33వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాలలో రాణిస్తున్నవారికి స్ఫూర్తి పురస్కారాలు ఇవ్వాలని సంకల్పించాము. సంగీతము, సాహిత్యం, విద్య, ఉద్యోగ, జర్నలిజం, ఉపాద్యాయ, రచన, సామాజిక సేవ, రక్తదానం, వ్యాఖ్యానం, వైద్య, వ్యవసాయం తదితర రంగాలలో రాణిస్తున్న వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వారినుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నాము. ఆయా రంగాలలో వారు చేస్తున్న కృషిని తెలుపుతూ నామినేషన్లు పంపాలి. మా సంస్థ జ్యూరీ కమిటీ ఆయా నామినేషన్లను పరిశీలించి అర్హులైన వారికి పురస్కారాలను అందజేస్తోంది. పురస్కాల ప్రదానం హైదరాబాద్‌లో ఉంటుంది. కనుక స్వయంగా వచ్చి పురస్కారాన్ని స్వీకరించాల్సి ఉంటుంది. వివరాలకు 9885880111, 8096677409 లో సంప్రదించగలరు.కన్వీనర్ వసుంధర విజ్ఞాన వికాస మండలి,రినెం-4393/96 ,సామాజిక సాంస్కృతిక చైతన్య వేదిక,హైదరాబాద్, పంపించాలి అని పేర్కొన్నారు.

## కొండగట్టు బయలుదేరిన అంజన్న స్వాములు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 8 :** పాలకుర్తి మండలం బామలా నాయక్ తండ నుండి అంజన్న స్వాములు కొండగట్టుకు బుధవారం బయలుదేరి వెళ్లారు.భామ్లా నాయక్ తండా హనుమాన్ స్వాములు అర్ధమండల దీక్ష పూర్తి చేసుకొని కొండగట్టుకీ పాదయాత్ర బయలుదేరడం జరిగింది. మాల ధారణ ధరించి హాయ్ ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కొండగట్టుకు మాళవిరమణకు బయలుదేరి వెళ్లారు. వెళ్లిన వారిలో బదావత్ రాజు నాయక్ఇస్లావత్ తిరుపతి భూక్యా తిరుపతిభూక్యా రాజేష్ బదావత్ గణేష్ చిన్న తదితరులు తరలి వెళ్లారు.

## ఈనెల 11 నుండి పోచమ్మ తల్లి ప్రతిష్టాపన



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 8 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో జరిగే పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఈనెల 11 నుండి నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. భక్తులు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కలవచర్ల గ్రామంలో తేది.11.04.2025 రోజున పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మరియు తేదీ .12.04.2025 నుండి 13.04.2025 వరకు జరిగే పోచమ్మ కొలుపు కార్యక్రమంలో భాగంగా ఈరోజు పోచమ్మ తల్లి విగ్రహాలను గ్రామ పెద్దలు అందరు కలిసి కలవచర్ల గ్రామానికి గ్రామ పెద్దలు తీసుకు రావడం జరిగింది. అనంతరం గ్రామంలోని వాడవాడల్లో ఊరేగింపుగా తీసుకువెళ్ళగా మహిళా మణులు మంగళారతులతో స్వాగతం పలుకుతూ జలాభిషేకం చేయడం జరిగింది. కావున కలవచర్ల గ్రామ ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తేది 11.04.2025 నుండి 13.04.2025 వరకు జరిగే పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మరియు పోచమ్మ కొలుపు కార్యక్రమాన్ని విజయవంతం చేసి అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, ఏప్రిల్ 9 :** రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. బుధవారం కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా యూసఫ్ నగర్ గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రతిజ్ఞ చేయించి యూసఫ్ నగర్ గ్రామం నుండి ప్రజలతో కలిసి తిమ్మాయపల్లి వరక రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర యూసుఫ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా యూసుఫ్ నగర్ గ్రామంలో నుండి తిమ్మాయపల్లి గ్రామం వరకు పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని, రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వ భౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజా స్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశా ల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్మ లింగ ధనిక పేదలాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్పూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని, విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతు న్నాయన్నారు. ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనషులంతా ఒకటే అంటూ రాజ్యాం గంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాం గాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 200 రూపాయల వరకు ఉచిత విద్యుత్ ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం రైతు రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిం దన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ముక్కెర లింబాద్రి గుగ్గిళ్ళ సురేష్ ప్రియాంక మండల మహిళా అధ్యక్షు రాలు అచ్చ లావణ్య నగునూరి గంగా ధర్ ఏలేటి శాశిందర్‌రెడ్డి బొల్లె నర్సయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రాల హరీష్ గంగానర్సయ్య నవీన్ రెడ్డి రాకేష్ రెడ్డి హైన్ల గణేష్ తిమ్మయ్య పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటి ఉపసర్పంచ్ వెంకటి పల్లపు అశోక్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు యూసుఫ్ నగర్ గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం



**చురకలు విలేకరి బీర్ పూర్ ఎప్రిల్ 09 :** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలంలోని కండ్లపెల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ శైలజ. అధ్వర్యంలో బుదవారం రోజున బీరు పూర్ మండలం లోని కండ్లపెల్లి గ్రామ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రం లో 1000 రోజుల అనగా గర్భం దాల్చిన నుండి రెండు సంవత్సరాల లోపు పాప వారికి మొత్తం కలిసి 1000 రోజులు ఇందులో భాగంగా గర్భం దాల్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో నమోదు చేయించుకుని. మరియు అంగన్వాడీ కేంద్రం లో నమోదు చేయించుకోవాలని తరువాత రెండు టీలు మరియు నాలుగు చెకప్ లు మరియు గర్భం దాల్చిన మొదలు రోజు నుండి డెలివరీ సమయం వరకు 10 పది కిలోల నుండి 12 కిలోల వరకు బరువు పెరగాలని ప్రతి గర్భిణీకి 12 గ్రాముల రక్తము ఉండాలని ఎక్కువ మోతాదులో ఆకుకూరలు కూరగాయలు ఆకు పచ్చ రంగులో ఉన్న కాయగూరలు మొలకెత్తిన గింజలు ఐరన్ కి సంబంధించిన బెల్లం నువ్వులు పల్లీలు కోబ్బరి అంగన్వాడీ లో ఇచ్చే పాలు పోషక ఆహారాలతో అందించే ఒక్క పూట అధనపు ఆహారం ప్రతి ఒక్క లబ్దిదారి పొందాలని మరియు పుట్టిన పిల్లల నుండి నెల బరువులు పొడవులు చేతి కొలతలు చూస్తూ వారి పోషణ స్థితిని అంచనా వేస్తూ తగు జాగ్రత్తలు ఇస్తూ పోషణ లోపం నుండి పిల్లలను సరైన పోషణ స్థితికి తీసుకొచ్చి వారికి అనుగుణంగా ఉన్న వాతావరణం లో ఆహారాన్ని అందివ్వాలని మరియు గృహ సందర్శనల ద్వారా పిల్లలకు గర్భిణిలు కు బాలింతలకి కిషోర్ బాలికలకు తగు చర్యలు ఇస్తూ పోషణ స్థితిని పెంచాడానికి అంగన్వాడీ టిచర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని. వారు అందించే సేవలు ప్రతి కుటుంబం లో నుండి ప్రతి లబ్దీదారు అందుకోవాలని ముఖ్యంగా మాతృ మరణాలు శీశు మరణాలను తగ్గించడమే ఐసిడిఎస్ ప్రాధాన ఉద్దేశమని తెలియపరచి నారు ఇందులో భాగంగా టిచర్లు తోగిటి శ్రీలత మహంకాళి పద్మ ఔట శ్రీలత ప్రాథమిక ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ వేణు  పాఠశాల టిచర్ ఆశా వర్కర్ పర్వతం సంజివరాణీ అయలు అయన మరియు గర్భిణీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘ భవన ప్రారంభం



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 9 :** కోరుట్ల పట్టణంలో డక్కలి కుల సంక్షేమ సంఘ భవనాన్ని బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభిజ్ఞత కోసం పాటుపడే ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. అంతే కాకుండా ప్రతి కుల సంఘ భవనానికి నిధులు మంజూరు చేస్తూ అసంపూర్తిగా ఉన్న భవనాలను నిధుల మంజూరు ద్వారా పూర్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ ఎంబెరి నాగభూషణం ఆడేపు మధు, లక్ష్మీనారాయణ బద్ది మురళి పేట భాస్కర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు దక్కలి కుల సంఘ నాయకులు రాజమొగిళి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 9 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్య క్రమంలో భాగంగా ధర్మపురి మండలం లోని దొంతాపూర్ మరియు మగ్గిడి గ్రామంలో రేషన్ డీలర్ దుకాణాలల్లో ఏఎంసీ చైర్మెన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ , వైస్ చైర్మన్ సంగ నరసిం హులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్ ల తో కలిసి సన్న బియ్యం పంపిణీ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో పేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం పేదలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని ఇట్టి సన్న బియ్యం పంపిణీకి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమలో గ్రామ అధ్యక్షులు రాజేందర్ యాదవ్, సర్ద సాయికిరణ్, సత్యనారాయణ గౌడ్, తిరుపతి గౌడ్, రాజన్న, ప్రతాప్, సత్తయ్య, నరేష్, మక్బూల్, తిరుపతి, రాజేష్, కార్తీక్, లచ్చన్న, శేఖర్, నర్సయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీతో
# పేదవాడి కళ్లలో ఆనందం




**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 9 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీలో భాగంగా బుధవారం మెట్పల్లి మండలం వెల్లుల్ల రామచంద్రంపేట గ్రామంలోని రేషన్ దుకాణంలో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తూ అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నమని అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేసే విధంగా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వ పాలకులు పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయలేదని దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవారికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని పెద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం వహించ రాదనీ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, యూత్ కాంగ్రెస్ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్, మాజీ సర్పంచ్ తిరుపతి, సంజీవరెడ్డి, రాజరెడ్డి ,వంశీ ,రాజేందర్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.